## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 16 అక్టోబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00


## మధ్య మానేరు జలాశయంలో
## గుర్తుతెలియని మహిళా శవం లభ్యం




**వేములవాడ అక్టోబర్ 15 ( మన వార్తా ప్రతినిధి నందు రావు)** గుర్తు తెలియని 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి వివాహిత అయినటువంటి మహిళా యొక్క శవం ఆరెపల్లి పరిధిలోని మిడ్ మానేరు బ్యాక్ వాటర్ లో లభ్యమైనది. దీనిపై పోలీసు వారు కేసు నమోదు చేసి వివరాల కోసం ప్రయత్నించడం జరుగుతున్నది. ఆ వ్యక్తి కళ్ళజోడు పెట్టుకుని వుంది. డార్క్ బ్లూ మరియు రెడ్ కలర్ పంజాబీ డ్రెస్ వేసుకొని ఉన్నది. కావున ఎవరైనా గుర్తుతెలియని శవం యొక్క వివరాలు తెలిస్తే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు తెలపగలరు..

## ప్రమాదాల నివారణకు కాటమయ్య
# రక్షక కవచం కిట్ వినియోగం



**-ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపు..**
**-ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపు..**
**-గౌడ కులస్తులకు ఉపాధి కల్పన కోసం ఈత చెట్ల పెంపకానికి చర్యలు..**

**వేములవాడ అక్టోబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
తాటి చెట్ల పై నుంచి కల్లు తీసే గౌడ కార్మికుల ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగపడుతున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఎంపీడీవో ప్రాంగణంలోని నూతన గ్రంథాలయ భవనంలో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు.కుల వృత్తులు చేస్తున్న సమయంలో జారి పడిపోయి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు రక్షణ కవచంగా నిలిచే కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందిస్తున్నామని అన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదాలు జరిగితే పరిహారం సైతం అందిస్తున్నామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం పై ఎవరైనా సూచన అందిస్తే దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వేములవాడ దేవాలయం అభివృద్ధికి నిధులు తెచ్చుకున్నామని, అదేవిధంగా దశాబ్దాల కల వేములవాడలో నూలు యార్డ్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మంది గౌడ కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేస్తుందని, ఈ రోజు వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలలో ఎంపిక చేసిన 400 మంది లబ్ధిదారులకు రక్షక కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. చెట్లపై నుంచి జారి పడటం ద్వారా వచ్చే వైకల్యంతో అనేక ఇబ్బందులు గీత కార్మికులు పడేవారని, ఈ రక్షక కిట్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, దీని వినియోగం పై కార్మికులకు శిక్షణ సైతం అందించామని, దీనిని కార్మికులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని అన్నారు. కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ, ప్రతి గీత కార్మికుడికి రక్షక కిట్ అందించే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, అబ్కారీ శాఖ అధికారి పంచాక్షరీ, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఫుడ్స్ ఫ్యాక్టరీలో మంత్రి సీతక్క ఆకస్మిక తనిఖీలు




**మన వార్త** నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీ, కార్యాలయాన్ని మంత్రి సీతక్క సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్మాగారంలోని విభాగాలు, యంత్రాల పనితీరును మంత్రి పరిశీలించారు. టీజీ ఫుడ్స్ నుంచి అంగన్వాడీ కేంద్రాలకు బాలామృతం సహా పలురకాల ఆహార పదార్థాలు సరఫరా అవుతాయి. ఈ పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రతను మంత్రి తనిఖీ చేశారు. ఆహార పదార్థాల ప్రాసెసింగ్ యూనిట్ నూ సందర్శించారు. బాలామృతం పౌడర్ నాణ్యతను పరిశీలించారు. అలాగే, ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల భవిష్యత్ నుదృష్టిలో పెట్టుకుని శుభ్రత విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతపై తనకు ల్యాబ్ రిపోర్ట్ పంపించాలని సూచించారు. సాంకేతిక లోపంతో నెల రోజులుగా పనిచేయని స్నాక్ ఫుడ్ యూనిట్ మరమ్మతులకు ఎందుకు ఆలస్యం అవుతోందని అధికారులు, సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. యంత్రాలను త్వరగా బిగించి.. పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి వెంట టీజీ ఫుడ్స్ చైర్మన్ ఫాయిం, ఎండీ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల బంద్..



**మన వార్త ప్రతినిధి** తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ పేద,మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక పోవడం వలన ప్రైవేటు కళాశాల నడపలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు కావలసిన విద్యపై దృష్టి సారించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు నిర్వహించలేని స్థితిలో ఉన్నాయని ఫీజు బకాయిలు చెల్లించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిరవేదిక బంద్ చేస్తున్నామని దీనికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఈ దివాళీకి టపాసులు కాల్చొద్దు..
## అసలు అమ్మొద్దు




-ప్రభుత్వం ఆదేశాలు...

ఈపావళి పండుగ వస్తుంది.. 2024, అక్టోబర్ 31వ తేదీ.. దసరా అయిపోవటంతో.. ఇప్పుడు అందరి దృష్టి దీపావళిపై పడింది. మరో రెండు, మూడు రోజుల్లో టపానుల షాపులు కూడా ఓపెన్ కాబోతున్నాయి..సరిగ్గా టైంలోనే.. ఈ దీపావళికి ఎవరూ టపాసులు కాల్చొద్దని.. అసలు టపాసుల షాపులు పెట్టొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది ఢిల్లీ ప్రభుత్వం. ఈ దీపావళిని కొవ్వొత్తులతో సెలబ్రేట్ చేసుకోవాలని.. ఎవరూ టపాకాయలు కాల్చొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది అక్కడి ప్రభుత్వం. దీనికి కారణం లేకపోలేదు. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్యం విపరీతంగా పెరిగింది. సహజంగా దీపావళికి వారం రోజుల ముందు ఉంటే వాతావరణ పరిస్థితులు.. ఈసారి 15 రోజుల ముందే కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తున్న ఢిల్లీ వాయి కాలుష్యం.. అక్టోబర్ 14వ తేదీకే ఎక్కువ అయిపోయింది.ఇలాంటి టైంలో దీపావళికి టపాసులు కాల్చినట్లయితే.. అసలు ఢిల్లీలో పీల్చుకోవటానికి గాలే ఉండదు.. ఈ క్రమంలోనే 2025, జనవరి ఒకటో తేదీ వరకు ఢిల్లీలో టపాసులు తయారు చేయటం.. నిల్వ చేయటం.. అమ్మటంపై నిషేధం విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్. ఎవరైనా నిబంధనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. భారీ జరిమానా వేస్తామని వార్నింగ్ కూడా ఇచ్చారు మంత్రి రాయ్.స్వచ్ఛమైన గాలి కోసం.. బతకటం కోసం ప్రజలు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. చలికాలంలో ఢిల్లీలో వాయుకాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. గాలిలో వేగం లేకపోవటం.. చల్లటి గాలులతోపాటు పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాలకు తగలబెట్టటం ద్వారా కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది ఢిల్లీలో. ఈ క్రమంలోనే ఈ దీపావళికి టపాసులపై నిషేధం విధించింది అక్కడి ప్రభుత్వం.


## సిబ్బంది సమస్యల పరిష్కారంకై
# ప్రత్యేక విభాగం



**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**హన్మకొండ అక్టోబర్ 15(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇటీవల కాలంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతో పాటు, శాఖపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని వారి సమస్యలను పరిష్కరించేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇందుకోసం కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఇకపై పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగతం కాని శాఖపరమైన సమస్యలు వుంటే నోడల్ అధికారి ఫోన్ నంబర్ 9948685494 ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలియజేయాల్సి వుంటుంది. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్ళి సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా సిబ్బంది తమ వ్యక్తిగత సమస్యలు, శాఖపరమైన సమస్యలు పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా కలుసుకోని తెలియజేసేందుగాను ఇకపై పోలీస్ సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే పోలీస్ కమిషనరేట్ సిబ్బంది రావల్సి వుంటుందని. అలాగే పోలీస్ కమిషనర్ కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాల్సింది వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు ఉత్తర్వులు జారీచేసారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక నిరుద్యోగ
# యువకులకు సువర్ణావకాశం



**గంభీరావుపేట అక్టోబర్ 15** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు సువర్ణావకాశం. సీ సీ టీ వీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై మూడు నెలల ఉచిత శిక్షణతో పాటుగా ఉపాధి అవకాశాలు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.జిల్లాలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు మంగళవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు 10 సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్లో ఈ రోజు నుండి 18-10-2024 రోజు సాయంత్రంలోగా పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఈట్టి సువర్ణావకాశన్నీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏజీపీకి సన్మానం




**వేములవాడ అక్టోబర్ 15 (మన వార్త ప్రతి నిధి దెబ్బటి ప్రవీణ్ )** వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజిపిగా నియమితులైన పుప్పాల భానుకృష్ణను మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఇరుకుల్ల అశ్విన్, కో కన్వీనర్ జెట్టి శేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, పొత్తూరి అనిల్ కుమార్, పురుషోత్తం, కమటం అంజయ్య, గుండా రవి, రాజూరి రమేష్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్, కనికరపు శ్రీనివాస్, గుడిపెల్లి మహేష్ మహిళ న్యాయవాది పావని ఉన్నారు.

# పేదరికం పై కక్ష్య పెంచుకున్నదిపట్టుదలతో చదివి ఉద్యోగం సాధించింది



**జహీరాబాద్, అక్టోబర్ 14 (మన వార్త):** కక్ష్య, పట్టుదలే ఉద్యోగం రావడానికి ప్రధాన కారణమని టి శివాని అన్నది. జహీరాబాద్ నియోజకవర్గం కొహీర్ మండలం పీచెరాగడి గ్రామ టి రాజ్యలక్ష్మి, టి లక్ష్మయ్య అనే నిరుపేద దంపతుల రెండవ కూతురు టి శివాని 2024 డిఎస్సీ లో ఉత్తీర్ణురాలై ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సంధర్భంగా మీడియతో మనసు విప్పి మాట్లాడింది. జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల పీచెరాగడి లో చదివే సమయంలో "కుచ్ పాన హైతో కుచ్ కొనా హై" అనే ఉపాధ్యాయుల మాటలు తన గుండెను కదిలించాయని, అదే స్ఫూర్తితో ఇష్టంతో కష్టపడుతూ చదువుతూ పెదరికంపై పోరాడి కోరుకున్న ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించానని అన్నది. నిరుపేద గా ఉన్న మా కుటుంభంలో నాన్న కూరగాయలు అమ్ముతూ, అమ్మ కూలీ పని చేస్తూ, ముగ్గురు ఆడ పిల్లల మైన మమ్మల్ని కష్టపడి చదివించారని పేర్కొన్నది. ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివి, హైదారాబాద్ నగరంలో డిఎడ్ చేశానని తెలిపింది. ఇంటర్ చదుతున్నప్పుడే తన తండ్రి టి లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడంతో దుఃఖ సాగరంలో మునిగిపోయి, చదువుపై మరింత పట్టుదలను పెంచుకుని, ఉపాధ్యాయుల స్ఫూర్తితో వారు నేర్పిన మెలకువలను అనుసరిస్తూ, కోచింగ్ తీసుకోకుండా ఇష్టంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సాధించానని గర్వంగా తెలిపింది. నా విజయం వెనుక మా అమ్మా నాన్నల త్యాగం ఉందని, నేను సాధించిన ఈ విజయాన్ని కీర్తి శేషులు అయిన మా నాన్న కు అంకితం చేస్తున్నానని ఉద్వేగంగా తెలిపింది. పీచేరాగాడి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యా యులు యండి రహీమోద్దీన్, ఉపాధ్యాయులు జి దత్తాత్రేయ, యం గురులింగయ్య, కె సునీత, షేక్ వలి, సంజీవ్ కుమార్ పి వెంకటేశ్వర్లు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కె కృష్ణ లు శివాని ని అభినందించి, సన్మానించారు.

# తిరుమల శ్రీ వెంకటేశ్వర్ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ



**గజ్వేల్ అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అష్టైశ్వర్యాలతో ఆరోగ్యాలతో ఉండాలని, కలియుగ వైకుంఠ వాసుడైనటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ దేవదేవుని వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)** మాజీ మంత్రి హరీష్ రావును సోమవారం కలిసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు కలిసి దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి):** గాలి కుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం మహబూబ్ నగర్ పట్టణం లోని, వీరన్న పేట మండల పశు వైద్యశాల లో జరిగిన గాలికుంటు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మహబూబ్ నగర్ జిల్లా పశుసంపద తో సమృద్ధి గా ఉండే ప్రాంతమని, గతంలో ఈ జిల్లా పాలమూరు గా కీర్తి పొంది, పాలు పెరుగు ఉత్పత్తులతో రాష్ట్రంలోనే మన జిల్లా ముందు ఉండేదని ఆయన గుర్తు చేశారు. మిగతా జిల్లాల కంటే అధిక శాతం మన జిల్లాలో పశు వులు ఉన్నాయని, ఇంకా పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ గాలికుంటు వ్యాధి గేదెలకు, గొర్రెలకు సంక్రమించే ప్రధాన వ్యాధి అని, ఈ వ్యాధి వలన రైతు భారీగా నష్టపోతున్నారని, అందుకే ప్రతి ఒక్క గేదె కు, గొర్రెల కు ఈ టీకా వేయించాలని ఆయన సూచించారు. నూతనంగా ఒక కొత్తగా వచ్చిన టీకా ద్వారా 90% గేదెలు, మేకల ఉత్పత్తి కోసం అభివృద్ధి చేసిన టీకా అందరూ రైతులు తమ గేదెలకు, మేకలకు వేయించే విధంగా అవేర్నెస్ తీసుకురావాలని , అలాగే ప్రతి గేదె కు ఇన్సూరెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, గొర్రెల పెంపకదారులకు సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, కౌన్సిలర్లు అచ్చుగట్ల అంజయ్య, మోసిన్, ఖాజా పాషా, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లీడర్ రఘు, అర్షద్ , డాక్టర్ మధుసూదన్, డాక్టర్ మధు, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవ్యాదుని విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి



**-కలెక్టర్ ను కలిసిన ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర నాయకులు భూంపల్లి అశోక్ కుమార్...**

**మహబూబ్ నగర్. అక్టోబర్.15. (మన వార్త ప్రతినిధి):** ధర్మవ్యాధుని విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని రాష్ట్ర అభివృద్ధి సంఘం అధ్యక్షుడు బొంపల్లి అశోక్ కుమార్ సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. ఆరెకటికల కుల గురువైన ధర్మ వ్యాధులు కనుమరుగబోతున్న దశలో తమ కులగురువును పూజించుకునేందుకు విగ్రహ ఏర్పాటుకు గల భూ కేటాయింపు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఆరెకటికల కులగురువు పూజించుకునేందుకు ఇదొకటి చక్కటి వేదికగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కుల గురువైన వేద వ్యాసుని విగ్రహం ఏర్పాటుకు ఆలోచన కల్పించిన మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆరెకటికెల ఆరాధ్య దైవం దేశంలోని మొట్టమొదటిసారిగా మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలోని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఇది ఆరెకటి గల చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎమ్మెల్యే సహకారం అధికారుల తోడ్పాటు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగనలలో ఆరెకటికలు ఇంటిపేరు గోత్రం పేరు చెప్పకుండా కేవలం ఆరెకటికే అనే పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఆరెకటిక కులాన్ని ప్రభుత్వం గుర్తించింది కాబట్టి అదే కులం పేరును కులగణనలలో నమోదు చేయిస్తే మన జనాభా సంఖ్య ప్రభుత్వానికి తెలుస్తుంది అప్పుడే ప్రభుత్వం నుంచి మనకు గుర్తింపు తోడ్పాటు లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆరెకటికలను నిర్లక్ష్యం చేయడం వల్లనే పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఎలక్షన్ లో నిలబడి మహబూబ్నగర్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమికి పని చేశామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వమైనా గుర్తించి ఆరెకటికల కోసం రూ 500 కోట్ల తో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్ , పాలెం రమేష్ ,వెంకటేష్, తులసి రామ్ జమాల్పూర్ రవీందర్ మహేందర్, జి సత్యనారాయణ , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా దానం గాడిపల్లి భాస్కర్



**-హనుమాన్ దేవాలయం వద్ద 100 వ వారానికి చేరుకున్న పులిహోర పంపిణీ..**

**-నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ..**

**గజ్వేల్ అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)** అన్నదానం మహా దానం అని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రతి మంగళవారం హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ 100 వ వారానికి చేరుకుంది ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య నాయకుడు నోముల మహేందర్ సౌజన్యంతో పులిహోర పంపిణీ తో పాటు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని దాదాపు రెండు సంవత్సరాల క్రితం అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమానికి రూపకల్పన చేసి దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగడానికి సహాయ సహకారాలు అందిస్తున్న నోముల మహేందర్ అభినందనీయుడు అని, హనుమాన్ ఆశీర్వాదంతో మంచి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న హనుమాన్ భక్త బృందం పలువురికి ఆదర్శమని ప్రతి ఒక్కరు సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు, గజ్వేల్ లో అన్నార్తుల కడుపు నింపడానికి ఆర్యవైశ్యులు నిరంతరం కృషి చేస్తూ వివిధ సందర్భాలలో మహా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, మాజీ కౌన్సిలర్ చారి, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, నాయకులు ఉత్తునూరి సంపత్, కైలాస ప్రశాంత్, ఉమేష్, రాజు, సాంబయ్య, శ్రీహరి,పవన్, గంగిశెట్టి ఉమేష్ గంగిశెట్టి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతులూ దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు



**-ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించా..**

**-సన్న రకం దాన్యానికి ప్రభుత్వం రూ 500 బోనస్..**

**-గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి..**

**గజ్వేల్ అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించగా, అన్నదాతలు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం అహ్మదీపూర్ లో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే సన్న రకం ధాన్యానికి రూ 500 బోనస్ ప్రకటించగా, ఈ సీజన్ నుండే వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు విక్రయించాలని, కేవలం వారం రోజులలోపే రైతుల ఖాతాలలో సర్కార్ ధాన్యం డబ్బులు చెయ్యనున్నట్లు చెప్పారు. గ్రేడ్ ఏ వరి ధాన్యానికి రూ 2320 /బి సాధారణ ధాన్యం రకానికి రూ 2300/బి లు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, ఆర్ ఐ సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, ఏపిఎం దుర్గాప్రసాద్, సెక్రటరీ కుమారస్వామి, సీసీ పుష్పలత, ఎఫ్ పిసి రవీందర్ చారి, కరుణాకర్, నాయకులు సుఖేందర్ రెడ్డి, అంజా గౌడ్, శివారెడ్డి, ప్రభాకర్, రాజశేఖర్ రెడ్డి, బాలరాజు గౌడ్, బాలగౌడ్ ,డప్పు గణేష్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ బ్యాంక్ సందర్శించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ లో ఉన్న వసతులను, సదుపాయాలను , రక్తం యూనిట్ల భద్రపరిచే విధానాన్ని ఆయన బ్లడ్ బ్యాంక్ లో తిరిగి పరిశీలించారు. అత్యవసరమైన సమయంలో ప్లేట్లెట్స్ ను ఎలా సేకరిస్తారని, సేకరించిన ప్లేట్లెట్స్ రోగులకు ఎంత సమయానికి ఎలా అందిస్తారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలు అమోఘం అని ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నటరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జగపతిరావు, డాక్టర్ స్యామ్యుల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

**-పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ రమేష్ బాబు...**

**గజ్వేల్ అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)**పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. పశు ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. పశువుల నోటిలో, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం, జ్వరంగా ఉండడం గాలికుంటు వ్యాధి లక్షణాలని తెలిపారు. ముఖ్యంగా అంతేగాకుండా పశువుల్లో నీరసంగా ఉంటుందని, పని తక్కువగా చేయడంతో పాటు ఈ సూక్ష్మ క్రిములు జీవితకాలం ఉండి ప్రాణానికి ముప్పు తెస్తుందని స్పష్టం చేశారు. అయితే ముందస్తు టీకా వేయడంతో పశువులను ఈ వ్యాధి నుండి కాపాడుకోవచ్చని, దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో రైతులను చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా రాజిరెడ్డిపల్లి పశు వైద్య శిబిరంలో 48 పశువులకు గాలికుంటు నివారణ టీకా వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, పశువైద్య సిబ్బంది మీనా, హాజీ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**శంకరపట్నం,అక్టోబర్ 15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
పాడి రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొలంగూర్ పశు వైద్యాధికారి మాధవరావు అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ పశు వైద్యశాల మరియు నల్ల వెంకయ్యపల్లిలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ,, మొలంగూర్ గ్రామంలో 139 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు. ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో మూడు నెలలు నిండిన దూడల నుండి అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమీర్ ఖాన్, అజహార్, గోపాలమిత్ర మొండయ్య, పాలకేంద్రం ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, బుచ్చిరెడ్డి,ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలాం గారు చిరస్మరణీయుడు




**మహబూబ్ నగర్. అక్టోబర్ 15(మన వార్త ప్రతినిధి ):**
భారతరత్న ఏ.పి.జే. అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం భారతరత్న ఏ.పి.జే.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ చౌరస్తా వద్ద ఉన్న కలాం విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షిపణి శాస్త్ర వేత్తగా, రక్షణా రంగంలో భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చి, భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచి, భారత 11 వ రాష్ట్రపతి గా కొనసాగి, దేశానికి వన్నె తెచ్చిన మహనీయుడు కలాం అని, యువతకు వారి జీవితమే ఆదర్శం అని, వారిని ఈరోజు గుర్తు చేసుకోవడం నిజంగా సంతోషంగా ఉందని, ఆయన భారత దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కౌన్సిలర్ ఖాజా పాషా, మోసిన్, రబియా అంజద్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# మన వార్త కు స్పందన..



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

## పొంచి ఉన్న ప్రమాదం...

**జమ్మికుంట, అక్టోబర్ 3 (మన వార్త ప్రతినిధి ):** ప్రధాన మూలపు లో భాగీరథి వాల్ సంపు నోరెళ్ళబెట్టి కాచుకు చూస్తుంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఫర్టిలైజర్ గల్లి, ఐసీఐసీఐ బ్యాంక్ ప్రక్కనవున్న ప్రధాన మూల మలుపు పాఠశాల సమీపంలో వద్ద భగీరథ వాల్ సంపు కు సిబ్బంది మరమత్తులు చేసి పై కప్పు వేయకుండా వదిలేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో విద్యార్థులకు ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. మ్యాన్ హెూల్ ప్రమాదాలు రోజు ఎన్నో చూస్తూ ఉన్నాం. వాటిని చూసైనా ఎలాంటి ప్రమాద%శీ% జరగక ముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం చేస్తున్నారు. ముఖ్యంగా ఇలాంటి ఓపెన్ చేసి ఉన్న మ్యాన్ హెూల్స్ తో ప్రమాదం పొంచి ఉందని ఈ దారిలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు నిత్యం వెళుతుంటారు, ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి ముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు, ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

www.manavaartha.net
04 Oct 2024 - Page 2

**జమ్మికుంట, అక్టోబర్ 15 (మన వార్త ప్రతినిధి ):** ప్రధాన మూలపు లో భాగీరథి వాల్ సంపు నోరెళ్ళబెట్టి కాచుకు చూస్తుంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఫర్టిలైజర్ గల్లి లో, ఐ సి ఐ సి ఐ బ్యాంక్ ప్రక్కన, పాఠశాల సమీపంలోని ప్రధాన మూల మలుపు వద్ద భగీరథ వాల్ సంపు కు సిబ్బంది మరమత్తులు చేసి పై కప్పు వేయకుండా



వదిలేశారు. ప్రమాదం పొంచి ఉంది అనే వార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో భగీరథ వాల్ సంపు పై కప్పు వేశారు. స్పందించినందుకు స్థానికులు,ప్రజలు,వాహనదారులు మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# 108 అంబులెన్స్ లోనే ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**మహమ్మదాబాద్. అక్టోబర్ 15. (మన వార్త ప్రతినిధి) :**
108 అంబులెన్స్ కి కాల్ రాగానే సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకున్న 108 సిబ్బంది శిరీష 23 సంవత్సరాలు వయసు భర్త పేరు అంజయ్య గ్రామం జూలపల్లి శిరీష కు పండంటి పాప జన్మించింది పాప మెడకు బొడ్డుతాడు వేసుకుని రావడంతో ఈ ఆర్ సి పి డాక్టర్ గారి సలహాతో ఈఎంటి లక్ష్మీనారాయణ 108 అంబులెన్స్ లోనే కాన్పు చేయడం జరిగింది తల్లి బిడ్డ క్షేమం వీరిని గండీడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనైనది పాల్గొన్న 108 సిబ్బంది ఈఎంటి లక్ష్మీనారాయణ పైలెట్ అక్బర్లు.

# బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి సాయం



**-రూ. లక్ష 42 వేలు మంజూరు చేసిన కలెక్టర్**
**-చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్....**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కొడుకు కు బోన్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నాడు. తమ కుమారుడిని ఆదుకోవాలని బాలుడి తండ్రి కలెక్టర్కు విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్పందించి రూ.ఒక లక్ష 42 వేల చెక్కు మంజూరు చేయగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డీఈఓ కు వినతి పత్రం అందజేత..



**గంభీరావుపేట, అక్టోబర్ 15 (మన వార్త ప్రతినిధి )**
నర్మాల ఎంపీ యుపిఎస్ పాఠశాలలో%ూూ% ఇంగ్లీష్, %ూూ% సోషల్, %ూూ% హిందీ, 3%ూ+ు% పోస్టులు.. భర్తీ కొరకు నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ ఏడపోయిన రాజు, గొర్రె కిషోర్ మిద్దె సత్యనారాయణ రాజబోయిన ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో యువకుల ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**వేములవాడ అక్టోబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
మంగళవారం రోజున నాగయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారి యొక్క చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాడంబరుడు, క్షిపణి పితామహుడు, అపరమేధావి, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నాగయ్యపల్లి యువకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేట్టిపల్లి నరేష్,తిరుపతి,గంగరాజు,నాగరాజు,పరశురాములు,మహేష్,రాజు,మహేష్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో గురువారం రోజున మొదటి వార్షికోత్సవం



**వేములవాడ అక్టోబర్ 15 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
గురువారము రోజున స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేసి సంవత్సరము అవుతున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవం స్తంభంపల్లి శివ సాయి జగన్మాత ఆశ్రమంలో మొదటి వార్షికోత్సవం నిర్వహించబడుతున్నది. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆలయ గురూజీ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడు నోముల కమలాకర్ రెడ్డి గణేష్ గౌడ్ రామకృష్ణ గౌడు బొడ్డు రాములు బొడ్డు యాదగిరి కరుణాకర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ అక్టోబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బతి ప్రవీణ్ )**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్- శ్రీలేఖ పై గొప్ప మనసుతో వికలాంగుడు ఓదెల నరేష్ స్వామివారి ఆలయంలో దర్శనం చేయించి తన అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్ తదనంతరం బద్ది పోచమ్మ%ఽ% నగరేశ్వర స్వామి %ఽ% భీమేశ్వర స్వామి ఆలయాలలో వారి వెంట ఉండి కుటుంబ సమేతంగా దర్శనం చేయించారు దర్శనం అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ లో పెండ్యాల హరిప్రసాద్ శ్రీలేఖ కుటుంబ సభ్యుల మీద ప్రేమ అభిమానంతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పట్టు వస్త్రంతో హరిప్రసాద్ శ్రీలేఖ దంపతులను ఘనంగా సన్మానించారు. వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా వికలాంగుడు ఓదెల నరేష్.

# మల్లారెడ్డిపేట ఐకెపి సెంటర్లకు తూకం పంపిణి ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 15 ,మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల వ్యవసాయ కేంద్రమునకు,27 సెంటర్లకు కవర్స్ 520, %జూఎ% లు,ఎలక్ట్రానిక్ కాంటాలు 80 పిసులు, మ్యాచర్ మీటర్స్ 50 పీసు లు,ప్యాడ్ క్లీనర్స్ 80పిసులు, గాను వచ్చినందున వాటిలోంచి,మల్లారెడ్డిపేట గ్రామా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి నాలుగు కాంటాలు రెండు మ్యాచర్ బాక్సులు 19 పరదాలు, ఈరోజు వ్యవసాయ కమిటీ చైర్మన్ కొమరిశెట్టి విజయ తిరుపతి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యానికి తూకంలో ఎలాంటి అవకతవకలు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు భరోసా కల్పించారు, ఇంకా మిగతా గ్రామాలకు అతి త్వరలోనే అన్ని పరికరాలను ఐకెపి సెంటర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు, సమకూరుస్తానని హామీ ఇవ్వడం జరుగుతుంది, రైతులు తూకం విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు, ప్రభుత్వం చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలపై పడని పార్టీలు ఎన్నో రకాలుగా ఉసి గోలిపే మాయమాటలు చెప్పే ఆస్కారం ఉంది కాబట్టి, దయచేసి రైతులు ఎవరి మాటలు నమ్మవద్దని హితవు పలికారు,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు,ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ తో పాటు వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి డైరెక్టర్స్ కొత్తపెల్లి బాల్ రెడ్డి కల్వకుంట్ల లక్ష్మణరావు అల్లె రాజం ఎడబోయిన ప్రభాకర్ కోటలింగం, బూక్య విటల్, జంగంపల్లి రాజారాం గౌడ్, బోండ్ల సత్తయ్య, గెరుగంటి రాజనర్సు, యండి అజాం, ఉప్పుల కృష్ణమూర్తి ,వంగ రాజారాం రెడ్డి, లు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్, అక్కపెల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్ జంగం రాజులు, మేడ భాస్కర్ గణేష్ లక్కం నాంపల్లి, కొక్కు రాజం,మరియు కాంగ్రెస్ శ్రేణులు రైతులు నాయకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన గని భారతరత్న డా. ఏపీజీ అబ్దుల్ కలాం



**-మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**

**హన్మకొండ అక్టోబర్ 15(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున డా ఏపీజీ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆయన కీర్తి అజరామరంకలాం గారి సేవలు ఈ దేశం మరవదు అణు ఆయుధ రూపకల్పనలో, క్షిపణుల తయారీలో ఆయన కృషి ప్రపంచానికే మార్గదర్శమైంది. ఆయన జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. శాస్త్రసాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపిన మహనీయుడు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, ఈ దేశ పౌరుడిగా ఆయన జీవన విధానం ఎంతో మందికి ఆదర్శమని అన్నారు .వారి జీవన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకమని తెలిపారు .కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, బాబు రావు, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, రవీందర్ రావు, జానకీ రాములు, రామ్మూర్తి, మాలకుమ్మరి పరుశురామలు, మహమూద్, గబ్బెట శ్రీనివాస్, రాజు, ఖలీల్, వీరు, విజయ్, యాకుబ్, రఘు, , తరితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా విద్యాసాగర్



**శంకరపట్నం,అక్టోబర్ 15 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన కనకం విద్యసాగర్ ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా ఉద్యమిస్తున్నాం అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి నాకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమకారుల గొంతుకగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ మోతే ఎల్లారెడ్డికి మానకొండూరు నియోజకవర్గం కన్వీనర్ ఎడ్ల జోగి రెడ్డికి మండల బాధ్యులకు జిల్లా బాధ్యులకు ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నార్లపూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఎన్నిక



**నడికూడ అక్టోబర్ 15 (మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)** నడికూడా మండలంలోని నార్లపూర్ గ్రామంలోని పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసరం నడికూడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నార్లపూర్ గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ స్పెషల్ ఆఫీసర్,కన్వీనర్ పంచాయతీ కార్యదర్శి,అధ్యక్షులు శనిగరపు వీరేశం, ఓనగోని సంతోష్,బండ శ్రీనివాస్పం,గిలి వసంత. ప్రతాప్ రెడ్డి,కొత్తపల్లి పుష్ప విఠల్ ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని. నడి కూడా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య. మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు సాంబయ్య.సమన్వయ కమిటీ సభ్యులు రవీందర్ యాదవ్. బూత్ కమిటీ అధ్యక్షులు ఈర్ల సాంబయ్య. మరియు సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నటీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 15 ( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ త్రిమాతా దేవాలయం, పాత కొత్తగూడెం అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మ వారిని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మ దయతో అందరు బాగుండాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కరీం పాషా, బొబ్బల వెంకట్ యాదవ్, మరియు ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 15 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం . కొత్తగూడెం మున్సిపాలిటీ 18వార్డు మేదరబస్తి, పాతకొత్తగూడెం లలో దసరా నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న అమ్మవారిని నిర్వాహకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు నాగా సీతారాములుని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గరాశి సమ్మయ్య,బాలప్రసాద్, మాధవ్, స్థానిక ప్రముఖులు పురుషోత్తం, సాయిబాబా, యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్, వాణి రెడ్డి, దూడల బుచ్చయ్య, కమిటీ నిర్వాహకులు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్స్ తో ముచ్చటించిన నరేందర్ రెడ్డి..




**హుజురాబాద్, అక్టోబర్ 15( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని మైదానంలో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మార్నింగ్ వాకర్స్ ను కలసి వారితో ముచ్చటించారు. వారి సమస్యలను తెలుసుకొని నీ వృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులను ఉద్యోగులుగా చేయడానికి, యువతకు అండగా ఉండాలని ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ చేస్తున్నట్టు తెలిపారు. మేధావి వర్గం నుండి చట్టసభలో ఉన్నట్లయితే యువతకు బాసటగా నిలవాలనే కోరికతో ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తమను గెలిపించుకోవాలని కోరారు.

## సీపీఎం ఏరియా కార్యదర్శిగా బి రాంచందర్ ఎన్నిక



**జహీరాబాద్, అక్టోబర్ 15 (మన వార్త):** భారత కమ్యూనిస్టు పార్టీ జహీరాబాద్ ఏరియా కార్యదర్శిగా బి రాంచందర్ ఎన్నికయ్యారు. జహీరాబాద్ భీమ్ భవన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జహీరాబాద్ ఏరియా మహా సభలో రాంచందర్ ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ పరిధిలోని 6 మండలాలలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై సమరశీలనైనటువంటి పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పార్టీ సిపిఎం ఒక్కటే తెలిపారు. భవిష్యత్తులో జహీరాబాద్ డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన పోరాటాలు చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల్లో మహిపాల్, నర్సయ్య, చంద్రన్న, సంగన్న, వీరయ్య గౌడ్, కౌడి నర్సిములు, దశరత్, జాన్సీ లు ఉన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకపరిచిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు



**ఇల్లంతకుంట అక్టోబర్: 15( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని పెద్దలింగాపూర్ గ్రామం లో దుర్గామాత నిమజ్జనం సందర్భంగా బందొబస్త్ నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ పై పెద్దలింగాపూర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు గుర్రాల సంతోష్ రెడ్డి,సుమన్ రెడ్డి అను వారు మేము వెళ్ళము అని దురుసుగా ప్రవర్తించి డ్యూటీ లో ఉన్న హెడకాన్స్టేబుల్ ను నెట్టివేస్తూ తిట్టారని దీనిపై హెడ్ కాన్స్టేబుల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సంఘటన మరవకముందే అదే విధంగా ఇల్లంతకుంట లో అదే రోజున డ్యూటీ నిర్వర్తిస్తున్న హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాస్ మీదకి దురుసుగా ప్రవర్తించిన ఇల్లంతకుంట కు చెందిన సుధగోని అనిల్ అనే వ్యక్తిని కూడా రిమాండ్ చేసి పంపించామని అన్నారు.డ్యూటీ లో ఉన్న సిబ్బంది విధులకు ఎవరైన ఆటంకపరిచినట్లాయితే ఉపేక్షించేది లేదు అని ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## సమీకృత గురుకుల పాఠశాలకు భూమిని పరిశీలించిన కలెక్టర్



**హన్మకొండ అక్టోబర్15(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** హనుమకొండ జిల్లా పరకాల మండలం రాజి పేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సమీకృత గురుకుల పాఠశాల స్థలంతో పాటు రహదారి, ఇతర సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని , ఇందులో పరకాల నియోజకవర్గం పరకాల మండలానికి ఒక స్కూలును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల నరకయాతన..

**-గర్భిణీ స్త్రీలకు నరకం చూపిస్తున్న హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి...**

**-అందుబాటులోలేని మత్తు డాక్టర్...**



**హుజురాబాద్, అక్టోబర్ 15( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఇప్పుడు వైద్య%శీ% అందక గర్భిణీ స్త్రీలు కునారిల్లుతున్నారు.ప్రతి నెలా 180 నుంచి 200 కాన్పులు చేసి రికార్డులు సృష్టించిన ఈ దవాఖానకు ఇప్పుడు కాన్పులకు వెళ్లాలంటేనే గర్భిణులు హడలిపోతున్నారు.మత్తు డాక్టర్ అందుబాటులో లేక గంటల తరబడి పురిటి నొప్పులు భరిస్తూ నరకయాతన పడుతున్నారు.ఆసుపత్రికి వచ్చిన ఆరుగురు గర్భిణులకు కాన్పులు చేయకపోవడంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు వారంతా నరకం చూశారు. వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు గర్భిణులు సోమవారం ఉదయం 8 గంటలకు దవాఖానకు వచ్చారు.12 గంటలకు ఆపరేషన్ చేసేందుకు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కానీ, మత్తు వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ఆయన వచ్చే వరకు వారు అలానే బెడ్పై ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారికి యూరిన్ కేథటర్ వేయడం, నొప్పులు పెరగడంతో గర్భిణుల అవస్థలు అన్నీ ఇన్నీకావు. ఏడు గంటలపాటు వారంతా నరకం అనుభవించారు. ఈ క్రమంలో ఓ గర్భిణి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య డ్యూటీ డాక్టర్ ఒకసారి వచ్చి పరిస్థితిని చూశారు. మత్తు వైద్యులు లేరని, వచ్చిన తర్వాత ఆపరేషన్లు చేస్తామని చెప్పి వెళ్లిపోయారు. దీంతో గర్భిణుల బంధువులు మీడియాకు సమాచారం ఇచ్చారు. మీడియా అక్కడికి రావడం, బంధువులు ఆందోళనకు దిగితే తప్ప వైద్యుల్లో కదలిక రాలేదు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో మత్తు వైద్యుడిని పిలిపించి రాత్రి 8:30 గంటలకు కాన్పులు చేశారు. నేనూ రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న చందంగా తయారైంది.

## డాక్టర్ల నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నేత దారం గురువారెడ్డి



**గజ్వేల్ అక్టోబర్ 15, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గజ్వేల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు, ఈ నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ లో మహిళా డాక్టర్ పై అత్యాచారం హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేస్తున్న డాక్టర్లకు బిజెపి ఆధ్వర్యంలో మద్దతు తెలపడం జరిగిందని అలాగే దోషులను కఠినంగా చర్చించే వరకు డాక్టర్లు చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు హత్య చేసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.దానికి నిరసనగా పశ్చిమ బెంగాల్ లో జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు గత పది రోజులుగా నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్నా, కొందరు డాక్టర్ల ఆరోగ్యం విషమంగా ఉన్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, హోమ్ మంత్రి మరియు ఆరోగ్య మంత్రిత్వ శాఖలను స్వయంగా నిర్వహిస్తున్న మమతా బెనర్జీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గర్హనీయం.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉప్పల మధు మనోహర్ యాదవ్ సందీప్ రాములు ,ఐ.ఎమ్.ఎ. సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఆకుల నరేశ్ బాబు, తెలంగాణ రాష్ట్ర ఎ.ఎమ్.ఎస్.ట్రెజరర్ డా.పెంటాచారి, తెలంగాణ రాష్ట్ర ఎస్.డబ్లు.సి. మెంబర్ డా.లింగమ్, ఐ.ఎమ్.ఎ.గజ్వేల్ శాఖ అధ్యక్షుడు డా.నాగమునెయ్య, కోశాధికారి డా.సాయినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు డా.పద్మజ్యోతి, జాయింట్ సెక్రటరీ డా.శైలజ, సభ్యులు డా.సురేశ్ రెడ్డి, డా.సుజాత, డా. శివ కుమార్, డా.శ్రీలత, డా. రాజకుమార్, డా.శ్రీనివాస్, డా.మహిపాల్, డా.సురేశ్, డా.అఫ్రోజ్, డా. గీత, డా.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలి..

**– జైల్లో జర్నలిస్టు యూసుఫ్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు.**



**కరీంనగర్,అక్టోబర్ 15( మన వార్త ప్రతినిధి):** జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడం అన్యాయమని, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతిరెడ్డి, బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు కరీంనగర్ జిల్లా జైల్లో ఉన్న జర్నలిస్టు యూసుఫ్ ను కలిసారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన విషయాలను జర్నలిస్టు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఇతరుల కేసులో తనను ఇరికించారని, తాను ఏ తప్పు చేయలేదని, పోలీసులు కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని జర్నలిస్టు యూసుఫ్ చెప్పారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీసులు ఇటీవల తమ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.